# :: “ సుందరకాండ పఠనం ” - శ్రీ రామదాసు కీర్తన :: 08.02.2021 ::

**01.** పల్లవి : రామ భద్ర రారా శ్రీ రామ చంద్ర రా రా ।
తామరస లోచన సీతా సమేత రా రా ॥ ॥ రామభద్ర ॥

**02.** అనుపల్లవి : ముద్దు గారగ నవ మోహనాంగ రా రా ।
అద్దపు చెక్కిళ్ళ వాడ అంబుజాక్ష రా రా ॥ ॥ రామభద్ర ॥

**03.** చరణం : మంచి ముత్తెముల పేరు మెరయుచుండ రా రా ।
పంచదార చిలక నాతో పలుకుదువు రా రా ।
పట్టరాని ప్రేమ నా పట్టుకొమ్మ రా రా ।
గట్టిగా కౌసల్య ముద్దుపట్టి వేగ రారా ॥ ॥ రామభద్ర ॥

**04.** చరణం : నిన్ను మానలేను రా నీలవర్ణ రా రా ।
కన్నుల పండువుగా కందు కన్నతండ్రి రా రా ।
అందెల రవళి చేత సందడింప రా రా ।
కుందనపు బొమ్మ ఎంతో అందగాడ రా రా ॥ ॥ రామభద్ర ॥

**05.** చరణం : ముజ్జగములకు ఆది మూల బ్రహ్మ రా రా ।
గజ్జల చప్పుళ్ళు ఘల్లు ఘల్లుమన రా రా ।
సామగానలోల నా చక్కనయ్య రా రా ।
రామదాసు నేలిన భద్రాద్రివాస రా రా ॥ ॥ రామభద్ర ॥

- - -